ప్రజాశక్తి
గురువారం 18 మే 2023 5 అనంతపురం

తహశీల్దార్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్, ఎంపీ, కలెక్టర్

తహశీల్దార్ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-డి.హిరేహాల్

డీ.హీరేహల్ నూతన తహశీల్దార్ కార్యాలయాన్ని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రా రెడ్డి, ఎంపీ తలారి రంగయ్య, కలెక్టర్ ఎమ్.గౌతమి ప్రారంభించారు. రూ.90 లక్షల అంచనా వ్యయంతో అన్ని వసతులతో ఈభవన సముదాయాన్ని అందుబాటులోకి తెచ్చారు. ఈ కార్యక్రమం అనంతరం కలెక్టర్ హీరేహాల్ మండల కేంద్రంలో నిర్మాణ దశలో ఉన్న గ్రామ సచివాలయాన్ని సందర్శించారు. దాదాపు పూర్తి దశలో ఉన్న భవనంలో త్వరగా కార్యాలయ విధులు ప్రారంభమయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలోని ఆదర్శ ఉన్నత పాఠశాలలో రూ.71 లక్షలతో చేపట్టిన నాడు-నేడు పనులను పరిశీలించారు. అక్కడి నుంచి సోమలాపురం గ్రామం గ్రామ సచివాలయం, వైఎస్సార్ హెల్త్ క్లీనిక్, వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాలను తనిఖీ చేశారు. రాయదుర్గం పట్టణం శాంతినగర్‌లో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులు, బీటీపీ హౌసింగ్ లేఅవుట్, గౌడ హౌసింగ్ లేఅట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా మండల శాఖల అధికారులు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పట్టుకు ప్రోత్సాహం కరువు

- రెండేళ్లుగా రైతుల ఎదురుచూపు
- రీలర్లకు అదేపరిస్థితి
- బకాయిల చెల్లింపులో జాప్యం

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

రాష్ట్రంలో ఏ జిల్లాలో లేని విధంగా సత్యసాయి జిల్లాలో మల్బరీ సాగుంది. పట్టు ఉత్పత్తి కూడా అధికమనే చెప్పాలి. అయితే ప్రభుత్వం పట్టు రైతులకు, పట్టు ద్వారా దారం తీసే రీలర్లకు అందివ్వాల్సిన ప్రోత్సహకాల్లో తీరని జాప్యం జరుగుతోంది. సత్యసాయి జిల్లా పరిధిలో 50,016 ఎకరాల్లో మల్బరీ సాగవుతుంది. మార్కెటింగ్ సౌకర్యం కూడా ఈ జిల్లా పరిధిలోనే అధికంగా ఉంటుంది.

ఎస్‌డిఎస్ కోసం పట్టు రైతుల ఎదురుచూపు

పట్టుగూళ్ల ఉత్పత్తి చేసి విక్రయించే సమయంలో ధర తక్కువగా ఉంటే కిలోకు రూ.50 చొప్పన రైతులకు ప్రోత్సహం కింద ప్రభుత్వం ఎస్‌డిఎఫ్ (రాష్ట్ర అభివృద్ధి నిధి) కింద అందజేయడం జరుగుతుంది. దీని కింద 2021-22 సంవత్సరంలో రూ.7.03 కోట్లు కావాల్సి ఉండగా ప్రభుత్వం రూ.1.77 కోట్లు మాత్రమే మంజూరు చేసింది. ఇందులోనూ రూ.77.50 లక్షలు బ్యాంకు ఖాతాల్లో జమ చేసింది. తక్కిన కోటి రూపాయలు బ్యాంకు ఖాతాల్లోకి జమవలేదు. మంజూరవని మొత్తం పెండింగ్‌లోనే ఉంది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి రూ.1.70 కోట్లు కేటాయించింది. కాని నిధులు ఇప్పటికీ మంజూరవలేదు. రైతులు ఈ ప్రోత్సహం కోసం ఎదురు చూస్తూనే ఉన్నారు.

రీలర్లకూ పెండింగే...

పట్టు రీలర్ల పరిస్థితి అదేలా ఉంది. పట్టు కొనుగోలు చేసిన రీలర్లకు ప్రోత్సహం ఎస్‌డిఎస్ కింద మంజూరు చేస్తారు. కాని రెండేళ్లుగా వీరి పరిస్థితి అదే తీరున ఉంటోంది. 2021-22 ఆర్థిక సంవత్సరానికిగానూ రూ.1.65 కోట్లు ప్రోత్సహకం కింద మంజూరవ్వాల్సి ఉంది. ఇందులో రూ.1.54 కోట్లు మంజూరు చేసినప్పటికీ రీలర్ల ఖాతాలకు జమైంది మాత్రం రూ.36 లక్షలు మాత్రమే. ఇంకా రూ.1.18 కోట్లు జమవ్వాల్సి ఉంది. 2022-23 ఆర్థిక సంవత్సరంకు సంబంధించి రూ.1.85 కోట్లు మంజూరవ్వాల్సి ఉంది. కాని ఇప్పటి వరకు ఒక్క రూపాయి జమవలేదు. వీటి కోసం రీలర్లు ఎదురు చూస్తూనే ఉన్నారు.

నాలుగేళ్లుగా బకాయిలున్నాయి

వెంకటరామిరెడ్డి, ఎపి పట్టు రైతు సంఘం రాష్ట్ర నాయకులు.

రాష్ట్ర వ్యాప్తంగా నాలుగేళ్లుగా పట్టు రైతులు, రీలర్లకు అందాల్సిన ప్రోత్సహకాలు అందలేదు. సుమారు రూ.50 కోట్ల వరకు బకాయిలున్నాయి. వీటిని చెల్లించాలని అనేక మార్లు ప్రభుత్వానికి విన్నవించాం. ఇటీవల ప్రభుత్వ సలహాదారు సజ్జలరామకృష్ణారెడ్డిని కూడా పట్టు రైతులు కలసి సమస్యను విన్నవించారు. బకాయిలను చెల్లిస్తామని ఆయన హామీనిచ్చారు. ఇంకా మంజూరవలేదు. ఇప్పటికైనా బకాయిలను విడుదల చేయాలి. అదే సమయంలో ప్రభుత్వం అభివృద్ధి వికేంద్రీకరణ చేపడతామని చెబుతోంది. అందులో భాగంగా పట్టు పరిశ్రమ శాఖ కమిషనరేట్‌ను హిందూపురంలో ఏర్పాటు చేయాలని కోరుతున్నాం. మల్బరీసాగు సత్యసాయి, మదనపల్లి ప్రాంతాల్లోనే అదికంగా ఉంది. ఈ ప్రాంతానికి అనువుగా ఇక్కడ ఏర్పాటు చేస్తే పట్టు రైతులకు ఉపయోగంగా ఉంటుంది.

పట్టు సాగు పరిశీలన

కదిరి రూరల్ : పట్టు పంట సాగును కలెక్టర్ అరుణ్‌బాబు బుధవారం పలు మండలాల్లో పరిశీలించారు. నల్లమడ, నల్లచెరువు, కదిరి మండలాల్లో పర్యటించారు. నల్లమాడ మండల కేంద్రం సమీపంలో రైతు జయరామిరెడ్డికి చెందిన చౌకీ పెంపకం కేంద్రం, మూర్తిపల్లిలో రైతు ఎం.చౌదరికి చెందిన మల్బరీ తోట, నల్లచెరువు మండలంలో రైతులు శంకర రెడ్డి, కృష్ణారెడ్డికి చెందిన మల్బరీ తోటలను కలెక్టర్ పరిశీలించారు. నల్లమడ మండలంలో పట్టు పరిశ్రమ పంటలో మంచి ఫలితాలు సాధించిన ఆదర్శ రైతు జయరామిరెడ్డికి చెందిన పట్టు పంట, పురుగుల కేంద్రాన్ని పరిశీలించారు. పట్టు సాగుకు సంబంధించిన పలు విషయాలను రైతులతో అడిగి తెలుసుకున్నారు. పట్టుకు ప్రోత్సాహం అందిస్తామని కలెక్టర్ రైతులకు తెలియజేశారు.

పట్టుగూళ్లను పరిశీలిస్తున్న సత్యసాయి జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు

ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తే చర్యలు : డిఇఒ

ప్రజాశక్తి-అనంతపురం సిటీ

వచ్చే విద్యా సంవత్సరం 2023-2024కు సంబంధించి అడ్మిషన్ల ప్రక్రియ ఇంకా మొదలవలేదని, ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్లు చేస్తే అలాంటి విద్యా సంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని డీఈవో ఎం.సాయిరామ్ హెచ్చరించారు. కొన్ని పాఠశాలల నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్ల ప్రక్రియ చేపట్టి, విద్యార్థుల తల్లిదండ్రులను ప్రలోభపెడుతున్నట్లు తమ దష్టికి వస్తున్నాయన్నారు. దీనిపై వివిధ విద్యార్థి సంఘాల నుంచి పలు ఫిర్యాదులు అందాయన్నారు. అన్ని ప్రయివేటు పాఠశాల యాజమాన్యాలు నిబంధనల మేరకు అడ్మిషన్లు చేసుకోవాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్లు చేసుకున్నా, అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని తెలిసినా వెంటనే సంబంధిత పాఠశాలలకు ఎడ్యుకేషన్ యాక్ట్ ప్రకారం జరిమానా విధించడమే కాకుండా, వారి గుర్తింపులను రద్దు చేస్తామన్నారు. తల్లిదండ్రులు ప్రయివేటు పాఠశాలల ఆకర్షణలకు గురికాకుండా పాఠశాలల పున్నప్రారంభం అయిన తర్వాత మాత్రమే పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని డిఇఒ సూచించారు.

డీఈసెట్ నోటిఫికేషన్ విడుదల

ప్రభుత్వ జిల్లా విద్యా మరియు శిక్షణ సంస్థల్లో(డైట్స్) అందించే రెండేళ్ల డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ (D.El.Ed)లో ప్రవేశానికి, డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ కోసం ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు అనంతపురం డిఈవో ఎం.సాయిరామ్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరానికి ప్రయివేటు ప్రాథమిక ఉపాధ్యాయ శిక్షణ సంస్థల అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా ఈనెల 11 నుంచి 28వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఆన్‌లైన్ ద్వారా మాత్రమే దరఖాస్తులను స్వీకరించనున్నట్లు చెప్పారు.

సజావుగా ఈఏపీసెట్ పరీక్షలు

50,399 మంది హాజరు

ప్రజాశక్తి-అనంతపురం

పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న రంగజనార్ధన

అనంతపురం జెఎన్‌టియు, ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈఏపీసెట్-2023 పరీక్షలు బుధవారం మూడవ రోజు ప్రశాంతంగా జరిగాయి. ఉదయం, మధ్యాహ్నం జరిగిన పరీక్షలకు ఆంధ్రప్రదేశ్ నుంచి 49,036 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 46,832 మంది విద్యార్థులు హాజరు అయ్యారు. 95.51 శాతం హాజరు నమోదు అయ్యింది. తెలంగాణలో 4,321 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 3,567 మంది విద్యార్థులు హాజరయ్యారు. 82.55 శాతం హాజరు నమోదు అయ్యింది. రెండు రాష్ట్రాల్లో కలిపి 53,357 మందికి గాను 50,399 మంది హాజరవగా 94.46 శాతం హాజరు నమోదు అయ్యింది. ఈఏపీసెట్ ఛైర్మెన్ జి.రంగ జనార్ధన అనంతపురం సమీపంలోని ఆలమూరు రోడ్డు పివికెకె ఇంజినీరింగ్ కళాశాలలో జరుగుతున్న పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అక్కడి సిబ్బందికి పలు సూచనలు చేశారు.

రవాణా పన్నులు తగ్గించాల్సిందే..

సిఐటీయ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్ర కుమార్

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

రవాణా వాహనాలపై త్రైమాసిక పన్నులను ఉపసంహరించుకోవాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం రవాణా వాహనాలపై పన్నులను పెంచి భారాలు మోపిందన్నారు. ఇతర రాష్ట్రాల కంటే ఎక్కువ శాతం పన్నులు విధిస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 3 మాసాలకు ఒకసారి కట్టే పన్నులను 6 టైర్ల లారీలకు రూ.3940 నుంచి రూ. 4,790, 10 టైర్ల లారీలకు రూ.6,580 నుంచి రూ. 8,390, 12 టైర్ల లారీలకు రూ.8,520 నుంచి రూ.10,910, 14 టైర్ల లారీలకు రూ.10,480 నుంచి రూ.12,43, 16 టైర్ల లారీలకు రూ.11,980 నుంచి రూ.15,590లకు పెంచిందన్నారు. ఈ త్రైమాసిక పన్ను పెంపును వెంటనే ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పన్నుల పెంపు ప్రభావం లారీ యజమానులపైనే కాకుండా నిత్యావసర సరుకుల ధరలపై కూడా తీవ్రంగా పడుతుందన్నారు. కరోనాతో సంక్షోభంలో ఉన్న ఈ రంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం మరింత కుదేలు చేస్తోందన్నారు. 30 శాతం పన్నులు పెంచుతూ ఇచ్చిన నోటిఫికేషన్‌పై యజమానులు, సంస్థలు అభ్యంతరం తెలిపినా ఖాతరు చేయడం లేదన్నారు. ఈ త్రై మాసిక పన్నులతో పాటు గ్రీన్ ట్యాక్స్ కూడా రూ.20 వేల వరకు పెంచారని తెలిపారు. డీజిల్ పన్నులు కూడా ఇతర రాష్ట్రాల కంటే ఇక్కడ ఎక్కువగా ఉన్నాయని, రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాన్ని పెంచేందుకు సామాన్య ప్రజలపైన భారాలు మోపడం సరికాదన్నారు. భారాలను వెంటనే తగ్గించాలని లేని పక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలి

జిల్లా సంయుక్త కలెక్టర్ కేతన్ గార్గ్

ప్రజాశక్తి-గుత్తి

రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలని జిల్లా సంయుక్త కలెక్టరు కేతన్ గార్గ్ అధికారులను ఆదేశించారు. బుధవారం నాడు గుత్తి మండల కేంద్రంలోని పవన్ విత్తన ప్రాసెసింగ్ యూనిట్‌ను తనిఖీ చేశారు. యూనిట్‌లో వేరుశనగ విత్తనంలో ఎంత తేమ శాతం ఉందన్న విషయాన్ని తేమ పరిశీలన పరికరం ద్వారా తెలుసుకున్నారు. విత్తన ప్రాసెసింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని, రైతులకు నాణ్యమైన విత్తనాలను సకాలంలో అందించాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. ప్రాసెసింగ్‌లో ఏమైనా తేడాలు వస్తే సంబంధిత అధికారులు, ఏజెన్సీలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎస్.మహబూబ్ బాషా, మండల వ్యవసాయాధికారి ముస్తాక్ అహ్మద్, ఏపీ సీడ్స్ ఇన్‌ఛార్జి శ్రీనివాస్, ప్రాసెసింగ్ యూనిట్ సూపర్‌వైజర్ రంగనాయకులు పాల్గొన్నారు.

యాడికిలో మొక్కజొన్న పంట సేకరణ పరిశీలన

యాడికి మండలంలోని వేములపాడు గ్రామంలో మొక్కజొన్న పంట సేకరణ పనులను జిల్లా సంయుక్త కలెక్టర్ కేతన్ గార్గ్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడారు. రైతులు నష్ట పోకూడదని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పంటకూ మద్దతు ధర ప్రకటిస్తోందని చెప్పారు.

వేరుశనగ వి త్తన నాణ్యతను పరిశీలిస్తున్న జిల్లా సంయుక్త కలెక్టర్

ఫలించిన చేనేత కార్మికసంఘం పోరాటం

- పిన్నెపల్లి బాధితులకు న్యాయం
- కోర్టు ఆదేశాలతో చేనేతలకు రూ.17.95 లక్షలు మంజూరు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

సమావేశంలో మాట్లాడుతున్న పోలా రామాంజినేయులు

చేనేత కార్మికుల కోసం చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన న్యాయపోరాటం ఫలించింది. బాధిత కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలంటూ న్యాయసేవామండలి కోర్టు తీర్పు ఇచ్చింది. దీంతో ఆ కుటుంబాలకు రూ.17.95 లక్షల పరిహారం అందనుంది. 2019వ సంవత్సరంలో యాడికి మండలంలోని పిన్నెపల్లి చెరువు కట్ట తెగి యాడికి గ్రామంలో పలు కాలనీలు నీట మునిగాయి. ఇందులో దాదాపు 359 చేనేత కుటుంబాలు తీవ్రంగా నష్టపోయాయి. నష్టపోయిన చేనేత కుటుంబాలకు న్యాయం చేయాలని చేనేత కార్మిక సంఘం కోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ చేపట్టిన కోర్టు బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని తీర్పు వెలువరించింది. ఈ మేరకు రూ.17,95,000 పరిహారం అందనుంది. ఇందుకు సంబంధించి బుధవారం నాడు ఎపి చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోలా రామాంజినేయులు యాడికి కోన రోడ్డు చౌడేశ్వరిదేవి దేవాలయంలో చేనేత కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాడికి మండలంలోని పిన్నెపల్లి చెరువు యాడికి మండలానికి పైభాగన ఉందన్నారు. 23-09.-2019న కురిసిన భారీ వర్షాల వల్ల పిన్నెపల్లి చెరువు కట్ట పూర్తిగా తెగి చెరువు నీరు యాడికి గ్రామంలోని చౌడేశ్వరి కాలనీ, హాస్పెటల్ కాలనీ, చెన్నకేశవ కాలనీలు మొత్తం నీటితో మునిగిపోయాయని తెలిపారు. ఈ కాలనీల్లో సుమారు 500 మంది పైబడి చేనేత కుటుంబాలు నివాస్తున్నాయని చెప్పారు. ముంపునకు గురై చేనేత కార్మికులు పట్టుచీరలు, ముడిసరుకులు భారీగా నష్టపోయారని తెలిపారు. ఇవేకాలనీలు 28-09-2019న మరోసారి ముంపునకు గురయ్యాయని చెప్పారు. అప్పట్లో జిల్లా కలెక్టర్, రాష్ట్ర మంత్రి, జిల్లా ప్రతినిధులు, హ్యాండ్‌లూమ్ అధికారులు సందర్శించి నష్టపరిహారం ఒక్కొక్కరికి రూ.5 వేలు మాత్రమే నిర్ణయించారని తెలిపారు. ఈ ఐదువేల రూపాయలు కూడా కార్మికులకు అందలేదన్నారు. లక్షల్లో నష్టం జరిగితే రూ.5వేలు ఇవ్వడం సరికాదని అప్పట్లో చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. బాధితుల న్యాయం చేయాలని ఏపీ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో నాలుగు సార్లు ఆందోళనలు నిర్వహించామన్నారు. అయినా ప్రభుత్వం నుంచి స్పందన లేదన్నారు. ఈ నేపథ్యంలో చేనేత కార్మిక సంఘం తరుపున తాను న్యాయసేవా మండలి కోర్టులో 03-11-2021వ తేదీన పిటిషన్ వేశానని చెప్పారు. దీనిపై విచారణ అనంతరం ఈ నెల 11వ తేదీన కోర్టు తీర్పు వెలువరించిందన్నారు. ఈ తీర్పు మేరకు హ్యాండ్‌లూమ్ కమిషనర్ 23 జీవోను విడుదల చేశారన్నారు. ఈ జీవో మేరకు 359 చేనేత కుటుంబాలకు రూ.17,95,000 విడుదల చేశారని తెలిపారు. నష్టపరిహారం విడుదలపై చేనేత కార్మికలు హర్షం వ్యక్తం చేశారు. ఇందుకోసం కృషి చేసిన చేనేత కార్మిక సంఘానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపి చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యడు మాయకుంట్ల మోహన్, జిల్లా అధ్యక్షుడు బషీర్ అహమ్మద్, సహాయ కార్యదర్శి కాశెట్టి శ్రీనివాసులు, మండల సీనియర్ నాయకులు సంజీవులు, పెద్దకోట్ల శ్రీనివాసులు, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ పోలీసులకు ఏసీ హెల్మెట్‌లు

అనంతపురం క్రైం : ప్రస్తుత వేసవి మండుటెండలో ట్రాఫిక్ విధులు నిర్వర్తిస్తున్న పోలీసులకు ఉపశమనం కలిగించేందుకు ఏసీ హెల్మెట్లను అందుబాటులోకి తెచ్చేందుకు జిల్లా పోలీసు శాఖ చర్యలు తీసుకుంది. అందులో భాగంగా అనంతపురం రేంజ్ డిఐజి ఆర్ఎన్.అమ్మిరెడ్డి ఎస్పీ కె.శ్రీనివాసరావులు వీటిని పోలీసులకు అందించే ఏర్పాటు చేశారు. హైదరబాద్ నుంచి ఏసీ హెల్మెట్లు తెప్పించి జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ విధుల్లో ఉన్న సిబ్బందికి ధరింపజేసి అవి ఎంత వరకు ప్రయోజనకరంగా ఉంటాయన్న విషయాలను డిఐజి, ఎస్పీలు బుధవారం నాడు స్వయంగా అడిగితెలుసుకున్నారు. వీటిని ధరించడం ద్వారా ఎండ నుంచి ఉపశమనం పొందవచ్చని ట్రాఫిక్ పోలీసులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

రాజకీయంగా ఎదుర్కోలేకనే జనసేనపై విమర్శలు

అనంతపురం : పవన్ కళ్యాణ్ సారథ్యంలో రోజురోజుకూ బలపడుతున్న జనసేన పార్టీని రాజకీయంగా ఎదుర్కోలేక సీఎం జగన్మోహన్‌రెడ్డి, వైసిపి నాయకులు కుయుక్తులకు పాల్పడుతున్నారని జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ పేర్కొన్నారు. నగరంలో బుధవారం ఆయన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ అవినీతి సామ్రాట్‌గా కోర్టు కేసులు ఎదుర్కొంటున్న జగన్ ఎలాంటి అవినీతి మరకలు, ఈడి కేసులు, ఫ్యాక్షన్ నేపథ్యం లేని పవన్ కళ్యాణ్‌ను విమర్శించడాన్ని తప్పు పట్టారు. సినిమాల ద్వారా వచ్చిన ఆదాయాన్ని ప్రభుత్వం విస్మరించిన కౌలు రైతుల కోసం ఇచ్చిన మహోన్నత రాజకీయ నేత పవన్ కళ్యాణ్ అన్నారు. ప్రజాస్వామ్యంలో పొత్తులు అన్నది ఒక సహజ ప్రక్రియ. ఆ విషయంలో అధినేత ఎలాంటి నిర్ణయం తీసుకున్నా జన సైనికులుగా కట్టుబడి ఆయన బాటలో నడుస్తామన్నారు. మకోసారి పవన్ కళ్యాణ్‌పై అనవసర వ్యాఖ్యలు చేస్తే మూల్యం తప్పదని హెచ్చరించారు.

సిఐ శేఖర్‌కు ఎస్పీ అభినందనలు

సిఐ శేఖర్‌ను అభినందిస్తున్న ఎస్పీ శ్రీనివాసరావు

ఉరవకొండ: ఓ హత్య కేసును ఛేదించిన విషయంలో ఉరవకొండ రూరల్ సిఐ శేఖర్‌ను బుధవారం జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు అభినందించారు. గత నెల 21వ తేదీ వజ్రకరూరు మండల పరిధిలోని బోడిసానిపల్లి గ్రామ సమీపంలో గుంతకల్లు పట్టణానికి చెందిన ఆటో డ్రైవర్ అబ్దుల్లాను హత్య చేయగా ఆ కేసును చాకచక్యంగా వెంటనే ఛేదించి ఇద్దరు నిందితులను అరెస్టు చేయడంలో కీలక పాత్ర పోషించిన శేఖర్‌తో పాటు వజ్రకరూరు కానిస్టేబుల్ పాపానాయక్‌ను ఎస్పీ అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో గుంతకల్లు డీఎస్పీ నర్సింగప్ప పాల్గొన్నారు.

డ్రైలాండ్ హార్టికల్చర్‌కు దరఖాస్తుల ఆహ్వానం

నార్పల: మండలంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా డ్రైలాండ్ హార్టికల్చర్ (మామిడి, చీని, దానిమ్మ, నిమ్మ, జామ, థైవాన్ జామ, డ్రాగన్ ఫ్రూట్, సపోట, మునగ, పూల మొక్కలు, మల్లె, గులాబీ) కు అర్హత కలిగిన రైతులు దరఖాస్తు చేసుకోవాలని ఎంపిడిఒ దివాకర్ సూచించారు. అన్ని ధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తులను ఈ నెల 30వ తేదీ లోపు గ్రామ పంచాయతీలో ఫీల్డ్ అసిస్టెంట్ కి గాని, టెక్నికల్ అసిస్టెంట్‌కి గాని, మండల కార్యాలయంలో ఇవ్వవచ్చునని ఎంపిడిఓ తెలిపారు.

వృద్ధులకు అన్నదానం

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

చమన్ సాబ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ రక్తదాతల స్వచ్ఛంద సంస్థ ద్వారా బెరాకా అనాథ వద్ధుల ఆశ్రమంలో అన్నదానం నిర్వహించినట్లు ఏపీ పొలిటికల్ దూదేకుల ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు డి.కుల్లాయిబాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.బ్రహ్మ తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ అనాథలు, అంగ వికలాంగులు, మతిస్థిమితం లేని వారికి అన్న దానం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మాజీ జడ్పీ ఛైర్మన్ చమన్ సాబ్ ఆశయాలకు అనుగుణంగా చమన్‌సాబ్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపి పొలిటికల్ దూదేకుల ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు, అంబేద్కర్ రక్తదాతల సంస్థ డి.నజీర్ బాషా, ప్రచార కార్యదర్శి టి.నిషార్ అహ్మద్, మాసూద్, ఫ్రూట్స్ బాషా, మణికంఠ లాజిస్టిక్స్ చాంద్ బాషా, రాము పాల్గొన్నారు.

సమ్మర్ క్యాంప్ నిర్వహణ అభినందనీయం

రాష్ట్ర పంచాయతీరాజ్ ప్రభుత్వ సలహాదారులు పోతిరెడ్డి నాగార్జునరెడ్డి

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు వేసవి ఉచిత శిక్షణ శిబిరం నిర్వహించడం అభినందనీయమని రాష్ట్ర పంచాయతీ రాజ్, రాష్ట్ర గ్రామీణాభివృద్ధి ప్రభుత్వ సలహాదారులు పోతిరెడ్డి నాగార్జునరెడ్డి తెలిపారు. బుధవారం నాడు జిల్లాకు వచ్చిన ఆయన జిల్లా గ్రంథాలయంలో సమ్మర్ క్యాంప్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థులకు ఉపయోగపడేలా యోగా, డ్రాయింగ్, కథలు చెప్పడం, మ్యాథ్స్ తదితర వాటిపై శిక్షణ ఇవ్వడం సంతోషదాయకం అన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డిఎంహెచ్ఒ డాక్టర్ మార్కరెడ్డి, కృష్ణమ్మ, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్ ఎల్ఎం.ఉమా మోహన్ రెడ్డి, కార్యదర్శి రమ, వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి ఎల్ఎం.మోహన్ రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, వి.సుబ్బరత్నమ్మ సిబ్బంది శివశంకర్ ప్రసాద్, కమ్మన్న, శ్రీనివాసులు, రవికుమార్, ఇంతియాజ్, ప్రతాప్ రెడ్డి, రామాంజనేయులు, రాయుడు, విజయభాస్కర్, గోవింద, కావేరి, హేమమ్మలిని తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న పోతిరెడ్డి నాగార్జునరెడ్డి

వడ్డీ కట్టించుకుని పంట రుణాలు రెన్యువల్ చేయాలి

ప్రజాశక్తి-పుట్లూరు

రైతుల నుంచి వడ్డీ మాత్రమే కట్టించుకుని పంట రుణాలు రెన్యువల్ చేయాలని కోరుతూ బుధవారం సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్ హుసేన్‌పీరాకి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలో వ్యవసాయం మీద ఆధారపడి చాలా మంది రైతులు జీవనం కొనసాగిస్తున్నారు. వారిలో ఎస్సీ, ఎస్టీ, బిసి, చిన్న, సన్నకారు రైతులు అత్యధికంగా ఉన్నారు. అకాల వర్షాలు, ప్రకృతి వైపరీత్యాల కారణంగా రైతులు పంటలు నష్టపోయారన్నారు. ఈ సమయంలో పంట రుణం అసలు, వడ్డీ కట్టాలంటే ఇబ్బందులు పడతున్నారన్నారు. కావున బ్యాంకు అధికారులు వడ్డీ మాత్రమే కట్టించుకుని రుణాలు రెన్యూవల్ చేయడంతో పాటు రైతులకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రుణాలివ్వాలని కోరారు. బ్యాంకు వద్ద రైతులకు తాగునీరు, నీడ ఏర్పాటు చేయాలని బ్యాంక్ మేనేజర్‌ను కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు సూరి, పెద్దయ్య, భాస్కర్‌రెడ్డి, వెంకటచౌదరి, నాగభూషణం, పూల రంగడు, వెంకటసుబ్బయ్య, వీరయ్య, కుళ్లాయప్ప, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని నిరసన

పుట్లూరు: రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం స్థానిక ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి వి.టి.రామాంజనే యులు, ఎస్.సూరి జి.వెంకటచౌదరి మాట్లాడుతూ సకాలంలో తాగునీరు అందక శనగలగూడూరు గ్రామానికి చెందిన రైతు వెంకట రామిరెడ్డి మతి చెందడం బాధాకరమన్నారు. బ్యాంకు దగ్గర లేక సరైన సౌకర్యాలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. తాగునీరు, నీడ, కుర్చీలు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలి పారు. బాధిత రైతు కుటుంబానికి రూ. 20 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం బ్యాంకు అధికారులకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మి క సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్.సూరి, రైతు సంఘం మండల కార్యదర్శి జి.వెంకట చౌదరి, నాయకులు బి.భాస్కరరెడ్డి, టి.పెద్దయ్య, పూల రంగడు, టి.వీరయ్య, రైతులు కుళ్లాయప్ప, వెంకటరామిరెడ్డి, భాస్కర్ రెడ్డి, గంగరాజు, వెంకట సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు మేనేజర్ హుసేన్‌పీరాకి వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు, రైతులు

వాహనాలను తనిఖీ చేస్తున్న డీఎస్పీ వెంకటశివారెడ్డి

వాహనాల తనిఖీ

ఆత్మకూరు: మండలంలోని కళ్యాణదుర్గం-అనంతపురం జాతీయ రహదారిపై బుధవారం డీఎస్పీ వెంకటశివారెడ్డి, ఎస్సై జనార్దన అధికారులతో కలిసి వాహనాల తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ ధరించకపోవడం, సరైన పత్రాలు లేని వాహనాలకు జరిమానా విధించారు. వాహనదారులు మద్యం తాగి డ్రైవింగ్ చేసినా, అతివేగంతో వెళ్లినా, వాహనం నడుపుతూ ఫోన్ మాట్లాడినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తనిఖీల్లో ఎఎస్ఐ, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్టాండ్లలో దుకాణాల నిర్వహణకు టెండర్ల ఆహ్వానం

రాయదుర్గం: రాయదుర్గం, కణేకల్లు ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో దుకాణాల నిర్వహణకు ఆసక్తి కలిగిన వారు ఈ నెల 26వ తేదీ మధ్యాహ్నం 2గంటల లోపు టెండరు దాఖలు చేయాలని రాయదుర్గం ఆర్టీసీ డిపో మేనేజర్ కె.సురేష్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. రాయదుర్గం బస్టాండ్ ఆవరణలో 12, కణేకల్లు బస్టాండ్ ఆవరణలో 4 దుకాణాలు ఏర్పాటు చేయుటకు ఈ నెల 25వ తేదీన టెండర్ ఫారాలు పొందాలన్నారు. 26వ తేదీ మధ్యాహ్నం 3గంటలకు టెండర్లు తెరిచి ఖరారు చేస్తారన్నారు. మరిన్ని వివరాలకు ఆర్టీసీ డిపో కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

18 నుంచి జూడో పోటీలు

కళ్యాణదుర్గం: ఈ నెల 18వ తేదీ నుంచి స్థానిక జ్ఞానభారతీ పాఠశాల మైదానంలో జూడో ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎస్‌జీఎఫ్ సెక్రటరీ లక్ష్మీనారాయణ, సీఈఓ బాబు బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ పోటీలను అండర్-19 విభాగంలో నిర్వహిస్తారని, 13 జిల్లాల క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు జూన్ 6వ తేదీ నుంచి భోపాల్‌లో జరిగే నేషనల్ గేమ్స్‌లో పాల్గొంటారన్నారు. ఈ పోటీలను 18, 19 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ప్రభుత్వాస్పత్రి వద్ద అన్నదానం

అనంతపురం: నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వాస్పత్రి వద్ద పేదలకు ట్రస్ట్ ఛైర్‌పర్సన్ డాక్టర్. ఎస్.నిర్మలమురళి అన్నదానం చేశారు. విద్యుత్ శాఖ విశ్రాంత ఎస్ఈ కెవి.నరసింహయ్య ప్రథమ వర్థంతి సందర్భంగా ఆయన భార్య కె.సౌదామణి సహకారంతో అన్నదానం చేశారు. ఈ సందర్భగా నిర్మల మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చడం అందరి బాధ్యత అన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సుబ్రహ్మణ్యం, ఓబుళపతి, సుబ్బారావు, కిష్టప్ప, చంద్రశేఖర్, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

21న "మన ఆంధ్రప్రదేశ్" కవితా సంకలనం ఆవిష్కరణ

నార్పల: ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 21న గుంటూరులోని అన్నమయ్య గ్రంథాలయ సందర్శన యాత్ర సందర్భంగా "మన ఆంధ్రప్రదేశ్" కవితా సంకలనా న్ని ఆవిష్కరిస్తున్నట్లు సంఘం సభ్యులు ఆకుల రఘురామయ్య తెలిపారు.

గ్రంథాలయం తనిఖీ

గుత్తి: పట్టణంలోని శాఖా గ్రంథాల యాన్ని బుధవారం గ్రంథాలయాల సంస్థ జిల్లా కార్యదర్శి పి.రమ సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. అలాగే వేసవి విజ్ఞాన శిబిరాలను పరిశీలిం చి లోటుపాట్లను అడిగి తెలుసుకున్నారు. వేసవి విజ్ఞాన శిబిరాల నిర్వహణ పట్ల ఆమె పలు సూచన లు చేశారు. ఆమెతో పాటు గ్రంథాలయాధికారి హెచ్.రామాంజనేయులు ఉన్నారు.

జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి

శింగనమల : రాష్ట్ర అభివద్ధి సీఎం జగన్‌తోనే సాధ్యమమని మండల వైసిపి కన్వీనర్ పట్నం నాగేష్ తెలిపారు. స్థానిక రామాలయంలో బుధవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ కొందరు 175 అసెంబ్లీ స్థానాలు సాధించడం జగన్‌కు సాధ్యమేనని, ఆయన సాధించి తీరుతారని తెలిపారు. టిడిపి నాయకులకు రాష్ట్ర ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. ఆయనతో పాటు జెసిఎస్ శింగనమల మండల కన్వీనర్ వెంకటరమణ, సర్పంచి గుజ్జల వెంకట్రాముడు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఓబుళపతి, డీలర్ ఆది, వైసిపి నాయకులు దైవయత్నం, తిరుపాల్ నాయక్, శేషయ్య, తదితరులు పాల్గొన్నారు.

నార్పల ఏఎస్ఐకు ప్రశంసా పత్రం

నార్పల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నార్పల పర్యటన సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం చేకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిన ఏఎస్ఐ ఈశ్వరయ్యను బుధవారం అనంతపురం లోని తన కార్యాలయంలో జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు, డిఎస్పి ప్రసాద్‌రెడ్డి అభినందించి ప్రశంసా పత్రం అందజేశారు. అనివార్య కారణాల వల్ల నార్పల పోలీస్ స్టేషన్‌కు ఎస్సై లేకపోయినా ఏఎస్ఐ అన్నీ తానై ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయడం అభినందనీయమన్నారు. జిల్లా ఎస్పీ నుంచి ఏఎస్ఐ ఈశ్వరయ్య ప్రశంసాపత్రం అందుకోవడంతో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, సహచర సిబ్బంది, తదితరులు ఆయనకు అభినందనలు తెలిపారు.

ఎస్పీ శ్రీనివాసరావు నుంచి ప్రశంసా పత్రం అందుకుంటున్న ఏఎస్సై ఈశ్వరయ్య

రాయదుర్గం సమస్యలను పరిష్కరిస్తా : కలెక్టర్

ప్రజాశక్తి-రాయదుర్గం

త్వరలోనే రాయదుర్గంలో పర్యటించి సమస్యలకు శ్వాశత పరిష్కారం చూపుతామని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి తెలిపారు. స్థానిక ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లో బుధవారం పురపాలక సంఘం అధ్యక్షురాలు శిల్ప కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి మున్సిపాలిటీ అభివద్ధి, సమస్యలపై చర్చించారు. ముఖ్యంగా అధిక వర్షాల కారణంగా పలు వార్డులు ముంపునకు గురయ్యాయని, డ్రైనేజీ కాలువలు, కల్వర్టుల సమస్యలు ఉన్నాయని వివరించారు. అనంతపురం రోడ్డులో డ్రైనేజీ కల్వర్టు సరిగా లేనందున వర్షం నీరు రోడ్డుపైకి, షాపుల్లోకి వస్తుందన్నారు. బైపాస్ రోడ్డు దిగువన వర్షం నీరు నిల్వ ఉండటం వల్ల వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మురికి, వర్షం నీటిని మళ్లించే విధంగా, అన్ని లేఅవుట్లలో విద్యుత్, నీటి సదుపాయం కల్పించాలని కోరారు. లేఅవుట్లలో ప్రతి ఒక్కరూ ఇల్లు నిర్మించుకునేలా ఛైర్‌పర్సన్, వార్డు కౌన్సిలర్లు కషి చేస్తామని తెలిపారు. ఆమెతో పాటు వార్డు కౌన్సిలర్లు గౌని లావణ్య, శ్రీనివాసరెడ్డి, వార్డు ఇన్‌ఛార్జి పోరాళ్ళు శివ, రామాంజనేయులు, తదితరులు ఉన్నారు.

కలెక్టర్ గౌతమిని కలిసిన పురపాలక సంఘం అధ్యక్షురాలు శిల్ప

రైతుల సంక్షేమమే జగన్ ధ్యేయం : ఎమ్మెల్యే జొన్నలగడ్డ

ప్రజాశక్తి-శింగనమల

రైతుల సంక్షేమమే జగనన్న ధ్యేయమని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు మండల పరిధిలోని చిన్న జలాలపురం గ్రామంలో బుధవారం నీటి యాజమాన్య సంస్థ ఆధ్వ ర్యంలో 287 మంది రైతులకు తైవాన్, బ్యాటరీ స్ప్రేయర్లు, టార్పాలిన్ పట్టలు, పి.వి.సి పైపు లు, స్ప్రింక్లర్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిన్న జలాలపురంలో వాటర్‌షెడ్ ఉండటంతో రైతులు ఉత్పాదకతను పెంపొందించుకోవటానికి వ్యవసాయ పరికరాలు పంపిణీ చేశామన్నారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు 90 శాతం, ఇతరులకు 80 శాతం సబ్సిడీతో ఇస్తున్నామన్నారు. అడిగిన వెంటనే సీఎం జగన్ శింగనమల చెరువును లోకలైజేషన్ చేశారని తెలిపారు. అలాగే నియోజకవర్గం అభివద్ధికి సహకారం అందిస్తున్నార న్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో ప్రెసిడెంట్ బొమ్మన శ్రీరామ్ రెడ్డి, వైసిపి నాయకులు ఆలూరు ఎర్రిస్వామిరెడ్డి, మండల కన్వీనర్ పట్నం నగేష్, ఎంపిడిఓ నిర్మల కుమారి, వాటర్ షెడ్ అధికారులు, డీలర్ మల్లికార్జున్ రెడ్డి, బద్రి నాయక్, సూర్యనారాయణ, ఎన్‌వి నారాయణ, నాగవర్ధన్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డి, ఓబుళపతి, కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పద్మావతి

టిడిపి నాయకులకు పిచ్చిపట్టి తిరుగుతున్నారు ..

ప్రభుత్వ విప్ కాపు

ప్రజాశక్తి-రాయదుర్గం

40 ఇయర్స్ ఇండస్ట్రీ చంద్రబాబు, అత ని కుమారుడు పప్పు నాయుడు, కాలవ శ్రీనివాసులు 'ఇదేం ఖర్మ' అంటూ పిచ్చిపట్టినవాళ్లలా తిరుగు తున్నారే కానీ గత టిడిపి పాలనలో ఏం చేశారో.. అధికారంలోకి వస్తే ఏం చేస్తారో చెప్పడం లేదని ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ఎద్దేవా చేశారు. పట్టణంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రేషన్‌కార్డులు, ఇంటి పట్టాలు, మరుగుదొడ్ల బిల్లులకు అక్రమంగా సొమ్ము వసూలు చేసి ప్రజల చేత తిరస్కారానికి గురయ్యారన్నారు. ఇంకుడు గుంతలు, నీరు-చెట్టు, రెయిన్‌గన్‌ల పేరిట వందల కోట్ల అవినీతికి పాల్పడ్డారన్నారు. జగన్ పాలనలో రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురిసి కుంటలు, చెరువులు, బావులు, నదులు నీటితో నిండి, పంటలు పండి, పచ్చగా సుఖసంతోషాలతో ఉన్నారన్నారు. రాష్ట్రానికి పట్టిన టిడిపి పీడ విరగడైందని ప్రజలు అభిప్రాయపడుతున్నారన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న కాపు

ప్రయివేటు స్కూల్ బస్సు డ్రైవర్లను ఆదుకోండి

తాడిపత్రి: ప్రయివేట్ స్కూల్ బస్సులకు డ్రైవర్లు, క్లీనర్లుగా పని చేస్తున్న వారికి వేసవి సెలవుల్లో జీతాలు చెల్లించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఉమాగౌడ్ ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవా రం ఏపీ ప్రైవేట్ స్కూల్ బస్ డ్రైవర్ ఫెడరేషన్ సిఐటియు ఆధ్వర్యం లో ప్రైవేట్ స్కూల్ బస్సు డ్రైవర్లతో కలిసి తాడిపత్రి ఎంఆర్‌సి కార్యాలయ సిబ్బంది నరేంద్రకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉమాగౌడ్ మాట్లాడుతూ ప్రైవేట్ స్కూల్ బస్సు డ్రైవర్లు, క్లీనర్లు వేసవి సెలవుల్లో ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కావున వారికి ప్రయివేట్ స్కూల్ యాజమాన్యం సెలవుల్లో వేతనాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఏపీ స్కూల్ బస్ డ్రైవర్స్ ఫెడరేషన్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు రాజ్‌కుమార్, అజయ్‌కుమార్, ఉపాధ్యక్షులు చాంద్‌బాషా, గురుశేఖర్, అశ్విత్‌రెడ్డి, శేఖర్, రాముడు పాల్గొన్నారు.

ఎంఆర్‌సి కార్యాలయంలో వినతి పత్రం అందజేస్తున్న ప్రైవేట్ స్కూల్ బస్సు డ్రైవర్లు

బాల్య వివాహాలు లేని మండలంగా తీర్చిదిద్దుదాం

గుత్తి: బాల్య వివాహాలు లేని మండలంగా గుత్తిని తీర్చిదిద్దేందుకు అధికారులు, ప్రజలు సహకరించాలని ఎంపిడిఓ చిత్రా శ్రీనివాసులు పేర్కొన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపిడిఓ అధ్యక్షతన మండల స్థాయి బాల్య వివాహాల నిరోధక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల అనేక అనర్థాలు ఎదురవుతాయన్నారు. క్రమస్థాయి కమిటీల ద్వారా బాల్య వివాహాలను నిర్మూలించవచ్చు అన్నారు. అధికారుల సమన్వయంతో బాల్య వివాహాలను అరికట్టేందుకు కషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి నారాయణనాయక్, తహశీ ల్దార్ మహబూబ్ బాషా, ఐసిడిఎస్ సిడిపిఓ ఎ.నాగమణి, ఎంఈఓ బి.రవినాయక్, ఈవోఆర్డి శివాజీరెడ్డి, వైద్యాధికారి దేవేంద్రనాయక్, ఎస్సై రామచంద్రరెడ్డి, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ బాలాజీ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు నాగేశ్వరి, ప్రియాంక, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ చిత్రా శ్రీనివాసులు

హెడ్ కానిస్టేబుల్ మృతికి నివాళి

శింగనమల: స్థానిక పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్(55) గుండె పోటుతో మరణించడం బాధాకరమని తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు విచారం వ్యక్తం చేశారు. చంద్రశేఖర్ మతి విషయం తెలిసిన వెంటనే ఆయన అక్కడికి వెళ్లి భౌతిక దేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన వెంట టిడిపి నాయకులు ఉన్నారు.

వివాహానికి 'దండు' ఆర్థిక సాయం

శింగనమల మండలంలోని తరిమెల గ్రామంలో చిత్రచేడు లక్ష్మీదేవి, చిత్రచేడు నరసింహులు దంపతుల కుమారుడు నాగార్జున వివాహానికి తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు బుధవారం రూ. 10వేలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాల వివాహాలకు ఆర్థిక సహాయం అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఆయన వెంట దండు సతీష్, పుల్లయ్య, గోరక శీన, సోము, తదితరులు ఉన్నారు

సచివాలయ ఉద్యోగి మృతికి ఎమ్మెల్యే సంతాపం

అనంతపురం: నగరంలోని 38వ సచివాలయం పరిధిలో హెల్త్ సెక్రటరీగా పని చేస్తున్న శరీఫా(35) బుధవారం అనారోగ్యంతో మృతి చెందడంతో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి సంతాపం ప్రకటించారు. మతి విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శరీఫా ఇంటికి చేరుకుని మృతదేహానికి నివాళులర్పించారు. అలాగే కుటుంబ సభ్యులను ఓదార్చి అండ‌గా ఉంటానని భరోసా ఇచ్చారు. ఆయన వెంట మేయర్ వసీం సలీమ్, నగర పాలక సంస్థ కమిషనర్ రమణారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ కొండ్రెడ్డి ప్రకాష్ రెడ్డి, జిల్లా మైనారిటీ విభాగం అధ్యక్షుడు సైఫుల్లా బేగ్, కార్పొరేటర్లు లాలు సాబ్, బాలాంజనేయులు, సిబ్బంది ఉన్నారు.

ముందస్తు అడ్మిషన్లను అరికట్టాలి

గుంతకల్లు: కార్పొరేట్, ప్రయివేట్ విద్యా సంస్థల్లో ముందస్తు అడ్మిషన్లను అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి వెంకట్‌నాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం పట్టణంలోని చైతన్య విద్యాసంస్థ మొదటి బ్రాంచ్ వద్ద ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్, ప్రయివేట్ విద్యాసంస్థలు ఇష్టారాజ్యంగా ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్నా ఎంఈఓ ముడుపులు తీసుకొని వారిపై చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. కార్పొరేట్ విద్యాసంస్థలకు కోవర్టుగా మారిన ఎంఇఓను సస్పెండ్ చేయాలన్నారు. ఇకనైనా విద్యాశాఖ అధికారులు స్పందించి ఆ విద్యా సంస్థలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ సహాయ కార్యదర్శి అఖిల్, నాయకులు శ్యామ్, అక్షయ్, అశోక్, సాయి, సునీల్, రాము, తదితరులు పాల్గొన్నారు.

మోడీ హయాంలో 'ఉపాధి' నిర్వీర్యం

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డి

ప్రజాశక్తి-ఉరవకొండ

ఉపాధి హామీ చట్టాన్ని నీరుగారుస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలు సహించరానివని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డి ధ్వజమెత్తారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో బుధవారం జిల్లా సహాయ కార్యదర్శి రమణ అధ్యక్షతన తాలూకా వ్యవసాయ కార్మిక సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేశవరెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ పనులకు బడ్జెట్‌లో నిధులు తగ్గిస్తూ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నం చేస్తోందన్నారు. ఈ నేపథ్యంలో మే 30వ తేదీన 'చలో ఢిల్లీ' కార్యక్రమం నిర్వహిస్తున్నామని అందులో వ్యవసాయ కార్మికులు పెద్దఎత్తున పాల్గొనాలని కోరారు. అనంతరం నియోజకవర్గ వ్యవసాయ కార్మిక సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. తాలూకా అధ్యక్షులుగా కే.మలరాముడు, ప్రధాన కార్యదర్శిగా నాగరాజు, కార్యవర్గ సభ్యులుగా ఖాసీం, వెంకటేశులు, నాగలక్ష్మి, ఎర్రిస్వామి, ఎంకే లక్ష్మిని ఎన్నుకున్నారు కార్యక్రమంలో సిపిఐ తాలూకా కార్యదర్శి జె.మల్లికార్జున, మండల కార్యదర్శి తలారి మల్లికార్జున, వజ్రకరూరు కార్యదర్శి సుల్తాన్, మహిళా సంఘం నాయకురాళ్లు వన్నూరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ కార్యాలయంలో మాట్లాడుతున్న జిల్లా నాయకులు

హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నియోజకవర్గ అధ్యక్షుడిగా షేక్ జబీవుల్లా

రాయదుర్గం: హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ అసోసియేషన్ రాయదుర్గం నియోజకవర్గ అధ్యక్షులుగా షేక్ జబీవుల్లా నియమితులయ్యారు. మానవ హక్కుల కౌన్సిల్ రాష్ట్ర అసోసియేషన్ ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా శాఖ అధ్యక్షులు విజయకుమార్ తనను రాయదుర్గం నియోజకవర్గం అధ్యక్షుడిగా నియమించినట్లు జబీవుల్లా బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. పేద, బలహీన వర్గాల సమస్యలపై పోరాటానికి ముందుంటానని తెలిపారు.

ఆడ పిల్లలను కాపాడుకుందాం

ప్రజాశక్తి-ఉరవకొండ

"ఆడ పిల్లలను కాపాడుకుందాం.. సష్టిని సంరక్షించుకుందాం" అని విడపనకల్లు ఎంపిపి కరణం పుష్పవతి భీమిరెడ్డి పేర్కొన్నారు. విడపనకల్లు మండల పరిధిలోని గడేకల్ గ్రామం అంగన్వాడీ సిబ్బంది ఆధ్వర్యంలో బుధవారం లింగ వివక్ష నిర్మూలనపై సచివాలయం లో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ప్రతి ఇంటిలో ఆడపిల్లలను, మహిళలను గౌరవించడంతో పాటు సముచిత స్థానం కల్పించాలన్నా రు. స్త్రీ, పురుషులు సమానమని, స్త్రీల పట్ల వివక్ష చూపవద్దన్నారు. ఆధునిక సమాజంలో మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. అనంతరం లింగ వివక్ష నిర్మూలన పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచి సుశీల ఉమా శంకర్, ఏఎన్ఎంలు సుగుణ, ఫర్జాన్, అంగన్వాడీ, ఆరోగ్య, సచివాలయ సిబ్బంది, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

గడేకల్ గ్రామంలో లింగ వివక్ష నిర్మూలన పోస్టర్లు ఆవిష్కరిస్తున్న దశ్యం

ఎస్పీని కలిసిన ఎమ్మెల్సీ శివరామిరెడ్డి

ఉరవకొండ : ఎమ్మెల్సీ శివరామి రెడ్డి బుధవారం జిల్లా ఎస్పీ శ్రీనివాసరావును మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఎస్పీకి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సన్మానించా రు. అనంతరం వారు ఉరవకొండ నియోజకవర్గంలో సమస్యలపై సమగ్రంగా చర్చించారు. ముఖ్యంగా ఉరవకొండలో నూతన పట్టణ పోలీస్ స్టేషన్‌తో పాటు గ్రామీణ పోలీస్ స్టేషన్ నిర్మించేందుకు హోం మంత్రి తానేటి వనితని కలిసి ప్రతిపాదనలు అందించి మంజూరు చేయించానని, త్వరలోనే వాటి నిర్మాణానికై పరిపాలనా అనుమతులు రాగానే నిర్మాణం చేపట్టడానికి టెండర్లు పిలుస్తారని ఎస్పీకి వివరించారు.

ఎస్పీ శ్రీనివాసరావుని కలిసిన ఎమ్మెల్సీ శివరామిరెడ్డి

రాణిసత్రం టోల్‌గేట్‌కు వేలం

రాయదుర్గం: పట్టణంలో వెలసిన వెంకటరమణస్వామి ఆలయ ఆవరణలో బుధవారం రాణి సత్రమునకు చెందిన టోల్‌గేట్ వేలం పాటలు నిర్వహించారు. దేవాదాయ శాఖ సమూహ దేవాలయాల కార్యనిర్వహణ అధికారి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో వేలం పాటలు నిర్వహించారు. గతంలో 4 సార్లు వాయిదా పడి ఐదో సారి జరిగిన వేలం పాటల్లో రాయదుర్గం పట్టణానికి చెందిన పవన్‌కుమార్ అత్యధికంగా రూ. 7,60,000కు వేలం పాట పాడారు. గతేడాది రూ. 8,01,000కు వేలం పాట పాడారు.

డోనేకల్లులో మారెమ్మదేవి విగ్రహ ప్రతిష్టాపన

ఉరవకొండ: విడపనకల్లు మండల పరిధిలోని డోనేకల్లు గ్రామంలో బుధవారం గ్రామస్తుల ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య కుంటు మారెమ్మదేవి ఆలయ పునర్నిర్మాణంతో పాటు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపిపి కరణం పుష్పవతి భీమ్ రెడ్డి, జడ్పిటిసి హనుమంతు, వైసిపి నాయకులు కరణం భీమరెడ్డి, డోనేకల్ రమేష్, కార్యకర్తలు, ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

డోనేకల్ గ్రామంలో విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే విశ్వ

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి వైద్యశిబిరం

పుట్లూరు: లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. కర్నూలు శ్రీచక్ర హాస్పిటల్ డాక్టర్ ప్రదీప్‌కుమార్ కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి ఆపరేషన్ అవసరమైన వారిని కర్నూలులోని ఆసుపత్రికి తీసుకెళ్లారు. శిబిరంలో తాడిపత్రి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి, సంజీవరెడ్డి, రామకష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

వివాహానికి ఆర్థికసాయం

రాయదుర్గం: పట్టణంలోని ఐదుగురు ముస్లిము నిరుపేద యువతుల వివాహ ఖర్చులకు బుధవారం అంజుమన్ అజ్మతుల్ ఇస్లాం కమిటీ ఆధ్వర్యంలో రూ.7 వేల చొప్పున అందజేశారు. కమిటీ అధ్యక్షుడు బ్రెడ్ శర్మాస్ మాట్లాడుతూ వివాహానికి 15 రోజుల ముందు అంజుమన్ కమిటీకి దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి రూ. 7వేలు మంజూరు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షుడు బాషా, కార్యదర్శి లడ్డు మొహమ్మద్ షఫీ, సహాయ కార్యదర్శి హుజేఫా, కోశాధికారి అహ్మద్ హుస్సేన్, సభ్యులు డ్రైవర్ బాషా, ఖాసిం, ఉమ్రలీ, రజాక్, షేక్ జాకీర్, షాకీర్ పాల్గొన్నారు.

దళితులకు భూములను అప్పగించండి

పుట్లూరు: ఎస్సీ కార్పొరేషన్ ద్వారా కొనుగోలు చేసిన భూములను దళితులకు అప్పగించాలని కోరుతూ బుధవారం జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రభాకర్‌రావుకి మండల సిపిఐ కార్యదర్శి డి.పెద్దయ్య ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.నారాయణస్వామి, నియోజవర్గ కార్యదర్శి టి.నారాయణస్వామి హాజరై మాట్లాడారు. 1999లో రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రైతుల నుంచి భూములు కొనుగోలు చేసి అరకటవేములలో 61 మందికి, సూరేపల్లిలో 10 మందికి రెండెకరాల చొప్పున పంపిణీ చేయగా దళితులు వాటిని సాగు చేసుకొని జీవనం సాగిస్తున్నారన్నారు. కావున ఈ భూములకు సంబంధించి భూ రిజిస్టర్ పత్రాలను లబ్ధిదారులైన దళిత రైతులకు వెంటనే ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పెద్ద కొండయ్య, రైతులు వెంకటనారాయణ, చిన్న కొండయ్య, ఆర్.పెద్ద కొండయ్య , గురయ్య, రాజు, పెద్దయ్య, రామచంద్ర, శంకర, తదితరులు పాల్గొన్నారు.

టిడిపితోనే బిసిల అభివృద్ధి

శింగనమల: టిడిపి తోనే బిసిల అభివృద్ధి సాధ్యమని టిడిపి బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎం.ఆదినారాయణ పేర్కొన్నా రు. స్థానిక టిడిపి కార్యాలయం లో బుధవారం బిసి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి గురు మూర్తి ఆధ్వర్యంలో నాయీ బ్రాహ్మణ సాధికార సమితి సభ్యులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి ఆది నుంచి బిసిల అభ్యున్నతే లక్ష్యంగా పని చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యులు గుంటుపల్లి నాగేశ్వరరావు, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ వైద్యం శాంతారాం మాట్లాడుతూ జగన్ రెడ్డి, నాయీ బ్రాహ్మణ సాధికారత కమిటీ రాష్ట్ర సభ్యులు ఆనంద్, చాయపురం హరికృష్ణ, మల్లికార్జున, సిఎం.రాజు, కొండయ్య, సుధాకర్, నాగరాజు, లక్ష్మినారాయణ, వెంకట్రాముడు పాల్గొన్నారు.

అసాంఘిక శక్తులపై అప్రమత్తంగా ఉండాలి

పుట్టపర్తి రూరల్: రోజురోజుకు పెట్రేగిపోతున్న అసాంఘిక శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ ఎస్‌వి మాధవరెడ్డి సూచించారు. 16వ తేదీ అర్థరాత్రిన ముదిగుబ్బ రైల్వే గేట్ సమీపంలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా పట్టుబడ్డ నకిలీ బంగారం, నకిలీ నోట్లను కార్యాలయంలో విలేకరుల ఎదుట ప్రదర్శించారు. కదిరి మండలం కుమ్మరవాండ్లపల్లి గ్రామానికి చెందిన బుక్కే గోవింద నాయక్ ముదిగుబ్బ రైల్వే గేట్ సమీపంలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా పట్టుబడ్డాడని అతన్ని అదుపులోకి తీసుకొని కోర్టుకు హాజరు పరచి రిమాండ్‌కు తరలించామని చెప్పారు. నిందితుడి వద్ద నుంచి రూ.21 లక్షల నకిలీ 500 రూపాయల 42 కట్టలను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. అంతేకాకుండా 185 గ్రాముల నకిలీ బంగారు చైనులు, 102 గ్రాముల బంగారు బిస్కెట్లు, ఒరిజినల్ ఐదు వందల నోట్లు నాలుగు, 50 గ్రాములు ఒరిజినల్ బంగారు బిస్కెట్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితునికి గతంలో పలు కేసులు ఉన్నాయని చెప్పారు. కదిరి రూరల్ ప్రొద్దుటూరు తనకల్లు పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదైనట్లు ఎస్పీ తెలిపారు. ఇలాంటి వారి పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని, ప్రజలను మభ్య పెట్టడానికి ఎలాంటి ప్రయత్నాలు చేసినా వారి ఉచ్చులోకి పడరాదని సూచించారు.

నేడు సీమ జల సమాలోచన

అనంతపురం: 'రాయలసీమ జలసమస్యలు-పరిష్కార మార్గాలు'పై గురువారం ఉదయం 10 గంటలకు నగరంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో వేమన అధ్యయన, అభివద్ధి కేంద్రం ఆధ్వర్యంలో జరిగే సమాలోచనను జయప్రదం చేయాలని కేంద్రం సమన్వయకర్త, కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత డా. అప్పిరెడ్డి హరినాథరెడ్డి కోరారు.

CHANGE OF ADDRESS

I, **C. SEVANANDA**, S/o. C. Babu Rao, residing at Yarrayapalli Village, Sanjeevapuram Post Office, Bathalapalli Mandal, Bathalapalli Telegram Office, Dharmavaram Tehsil, Anantapur Dist., Pin: 515661, A.P., India. In my Army service records my address wrongly mentioned as **YARRAYAPAUI** village, **SAJEEVAPURAM** Post Office, **SHARMANARAM** Telegram Office, **BATHALAPALLI** Tehsil, **ANANTPUR** District, **ANDRA PRADESH** State instead of **YARRAYAPALLI** Village, **SANJEEVAPURAM** Post Office, **BATHALAPALLI** Telegram Office, **DHARMAVARAM** Tehsil, **ANANTAPUR** District, **ANDHRA PRADESH** State. I request authorities Please consider and rectify my permanent resident address (reasons of change). Vide Affidavit No: **89AA 064923**, before advocate **K. Obulapathi**, Advocate & Notary, Anantapur Dist. This is for kind information of all concerned.

రైతులకు సబ్సిడీ యంత్ర పరికరాలు పంపిణీ

ఉరవకొండ : రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీతో యంత్ర పరికరాల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని గ్రామ సర్పంచి రామాంజనేయులు తెలిపారు. మండల పరిధిలోని వేణుమాకులపల్లి గ్రామంలో బుధవారం మండల వ్యవసాయ అధికారి శశికళ, సర్పంచి ఆధ్వర్యంలో రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ అక్షిత, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలు పంపిణీ చేస్తున్న దశ్యం

In the Court of the IIIrd Addl.Junior Civil Judge(Excise Court): Ananthapuramu

O.S.No.962/2020

Between:
1.Yellam Suramma 2.Boineni Chandrakanthamma ...Plaintiffs
And
Gadiparthi Nagamma and others ...Defendants

NOTICE TO DEFENDANT NO.3&8

D3: Gonuguntla Satyamma D/o G.Venkata Narayana W/o G.Sanjeevudu, R/of Madugupalli Village, Putluru Mandal, Ananthapuramu Dist.
D8: B.Lakshmidevi W/o Chennakesava Reddy R/of D.No.12-1-273-1, Ashok Nagar, Ananthapuramu City.

పై నెంబరు కేసులో ప్రతివాదులయిన మీ హాజరు నిమిత్తం 27-06-2023 వ తేది ఉదయం 10.30 గంIIలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై కేసు మీ పరోక్షమున దావా తీర్మానించెదరు.

(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

Challa Bhagya, Advocate
Anantapuramu.